తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి

శుక్రవారం
13 నవంబర్ 2026

పేజీలు : 8

తరాలు మారుతున్నా.. తలరాతలు మారడం లేదు!

- రహదారి లేక గిరిజనుల బతుకులు ఆగమాగం..
- అత్యవసర వేళ అంబులెన్స్ కూడా వెళ్లలేని దుస్థితి!
- మామిళ్లవాయి గ్రామానికి రహదారి ఎప్పుడు?
- రెండు వాగులపై వంతెనలు నిర్మించాలి
- అటవీ అనుమతుల పేరుతో ఏళ్లుగా జాప్యం
- 100 కుటుంబాలకు తప్పని అవస్థలు
- తాగునీటికీ నోచుకోని ఆదివాసీ గూడెం

అశ్వాపురం, నవంబర్ 12 (జనంసాక్షి):
ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. కానీ ఏజెన్సీ గిరిజనుల తలరాతలు మాత్రం మారడం లేదు. కనీస రహదారి సౌకర్యం లేక అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా గ్రామానికి చేరుకోలేని దుస్థితి అశ్వాపురం మండలం మామిళ్లవాయి గ్రామంలో నెలకొంది. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. రెండు వాగులు దాటి గ్రామానికి చేరుకోవాల్సిన పరిస్థితి. అనారోగ్యం, పాముకాటు, గర్భిణుల ప్రసవ వేదన వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైతే బాధితులను ఆసుపత్రికి తరలించడమే ప్రాణసంకటంగా మారుతోంది. చివరకు డోలీలు కట్టుకొని వాగులు దాటించాల్సిన దుస్థితి నెలకొంది. సుమారు 100 ఆదివాసీ కుటుంబాలు ఏళ్ల తరబడి ఈ సమస్యతో నరకయాతన అనుభవిస్తున్నాయి.



రెండు వాగులు.. ప్రాణాలకు ముప్పు!
మామిళ్లవాయి గ్రామం వెంకటాపురం నుంచి సుమారు నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉంది. గ్రామానికి వెళ్లే మార్గంలో రెండు వాగులు ఉండటంతో వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా కష్టతరమవుతున్నాయి. సాధారణ ప్రయాణాలకే ఇబ్బందులు ఎదురవుతుండగా, అత్యవసర వైద్య పరిస్థితుల్లో బాధితులను ఆసుపత్రికి తీసుకెళ్లడం మరింత కష్టంగా మారుతోంది. పాముకాటు, ఇతర విషపురుగుల కాటు, గర్భిణుల ప్రసవ సమయాల్లో సకాలంలో వైద్యం అందకపోతే ప్రాణాలకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

రెండు వంతెనలు.. డబుల్ లైన్ బీటీ రోడ్డు కావాలి!
వెంకటాపురం నుంచి మామిళ్లవాయి వరకు నూతన రహదారి నిర్మాణంతో పాటు మార్గమధ్యంలో ఉన్న రెండు వాగులపై హైలెవల్ వంతెనలు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా తుమ్మలచెరువు నుంచి వెంకటాపురం మీదుగా మామిళ్లవాయి వరకు రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం మట్టి రహదారితో సరిపెట్టకుండా డబుల్ లైన్ బీటీ రోడ్డు నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రహదారి నిర్మాణానికి అటవీ అనుమతుల సమస్య అడ్డంకిగా మారిందని, సంబంధిత శాఖలు సమన్వయంతో వ్యవహరించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఆర్ అండ్ బీ, అటవీశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వంతెనలు, రహదారి నిర్మాణానికి

వార్తా లోపలి పేజీలో



మోటకొండూరులో క్షుద్ర పూజల కలకలం

హనుమాన్ దేవాలయం సమీపంలో పసుపు బొమ్మ, నిమ్మకాయల కలకలం

మోటకొండూరు, నవంబరు 12(జనం సాక్షి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో గురువారం ఉదయం క్షుద్ర పూజలంటూ కనిపించిన వస్తువులు స్థానికంగా కలకలం రేపాయి. మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం సమీపంలోని ఓ ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు పసుపు బొమ్మతో పాటు నిమ్మకాయలు, కుంకుమ, పసుపు ఉంచడంతో జనావాసాల మధ్య ఈ ఘటన చర్చనీయాంశమైంది. ఉదయం దీనిని గమనించిన స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పంబాలవారి ద్వారా వాటిని తొలగింపజేశారు. **వార్తా లోపలి పేజీలో**

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు

సమన్వయంతో పనిచేయాలి

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీరు, సాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



కొండమల్లేపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):
కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మండలంలోని వివిధ శాఖల పనితీరు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయానికి సాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు చేపట్టాలని రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేసుకునేలా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. మండలంలోని అర్హత కలిగిన గ్రామాల్లో మహిళా సమాఖ్య భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా, తాగునీరు, రహదారులు **వార్తా లోపలి పేజీలో**

నేడు.. జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం రూరల్, నవంబర్ 12 (జనంసాక్షి):
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లాలో శుక్రవారం ప్రకటించనున్నారు.
తొలుత ఉదయం 10 గంటలకు నేలకొండపల్లిలోని మార్కెట్ యార్డు ప్రాంగణంలో చేయూత పథకం కింద మండలంలోని నూతన లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రొహిబిషన్ ఎ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి పాఠశాలల, కళాశాలల క్విజ్ పోటీలకు హాజరై పరిశీలిస్తారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయపాలెంలోని హైస్కూల్ మైదానంలో, సాయంత్రం 4:30 గంటలకు కూసుమంచి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో చేయూత పథకం కింద లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేస్తారు. ఆయా..కార్యక్రమాలకు లబ్ధిదారులు, ప్రజలు, పార్టీ శ్రేణులు సకాలంలో హాజరై జయప్రదం చేయాల్సిందిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

తరాలు మారుతున్నా.. తలరాతలు మారడం లేదు!

అవసరమైన అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తాగునీటికీ తప్పని తిప్పలు!

రహదారి సమస్యతో పాటు మామిళ్లవాయి గ్రామంలో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో నీటి ట్యాంకులు నిర్మించినప్పటికీ మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఊటలు, చెలమలు, బావులు, వాగుల నీటిపైనే ఆధారపడాల్సి వస్తోందని చెబుతున్నారు. కలుషిత నీటి వినియోగంతో అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, ప్రతి ఇంటికీ క్రమం తప్పకుండా సురక్షిత తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలి!

పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు మామిళ్లవాయి గిరిజనుల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గిరిజనుల అభివృద్ధిపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకునేలా రహదారి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, సంబంధిత ఆర్ అండ్ బీ, అటవీశాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి క్షేత్రస్థాయి లో సమస్యలను పరిశీలించాలని కోరుతున్నారు. గతంలో పలుమార్లు ప్రభుత్వాలకు, అధికారులకు వినతులు అందించినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైతే ఐటీడీఏ నిధులతోనైనా రహదారి, వంతెనల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

మా గ్రామానికి రహదారి కల్పించండి.. మా ప్రాణాలు కాపాడండి!

మాకు పెద్ద పెద్ద హామీలు అవసరం లేదు.. మా గ్రామానికి మంచి రహదారి కావాలి.. రెండు వాగులపై వంతెనలు నిర్మించాలి.. ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలి.. ఇదే మా ఏకైక డిమాండ్ అంటూ మామిళ్లవాయి ఆదివాసీ కుటుంబాలు వేడుకుంటున్నాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సమస్యకు ఇప్పటికైనా పరిష్కారం చూపాలని, గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని కోరుతున్నాయి. గిరిజనుల అభివృద్ధి మాటల్లో కాకుండా క్షేత్రస్థాయిలో కనిపించాలంటే మామిళ్లవాయి వంటి మారుమూల గ్రామాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సారపాకలో పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటుకు అంగీకారం

○ దశాబ్దాల ప్రజల కల సాకారం దిశగా అడుగులు..

○ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ కృషికి ప్రశంసలు..



బూర్గంపహాడ్ నవంబర్ 12 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీగా అభివృద్ధి చెందుతున్న సారపాకలో శాంతిభద్రతల పరిరక్షణకు కీలక ముందడుగు పడింది. గ్రామ ప్రజలు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు కల త్వరలో నెరవేరనుంది. అవుట్‌పోస్ట్ ఏర్పాటుకు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సానుకూలంగా స్పందించి అంగీకారం తెలపడంతో గ్రామ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. సారపాకలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న వ్యాపార కార్యకలాపాలు, నిత్యం పెరుగుతున్న ప్రజల రాకపోకలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ గుర్తించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీని కలిసి గ్రామంలో అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజల భద్రతకు, నేరాల నియంత్రణకు ఇది ఎంతో దోహదపడుతుందని వివరించారు. సర్పంచ్ విజ్ఞప్తిపై స్పందించిన ఎస్పీ సానుకూల అంగీకారం తెలిపారు. అవుట్‌పోస్ట్ అందుబాటులోకి వస్తే గ్రామంలో నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేసేందుకు అవకాశం కలుగుతుంది. అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన కూడా వేగవంతం కానుంది. గ్రామాభివృద్ధి అంటే మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు భద్రత కల్పించడం కూడా ముఖ్యమని భావిస్తూ సర్పంచ్ చేస్తున్న కృషిపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న సర్పంచ్‌కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

అడ్డా వద్ద కూలీ గుండెపోటుతో మృతి

నేత్రదానం చేయించిన అన్నం ఫౌండేషన్



ఖమ్మం, నవంబర్ 12 (జనంసాక్షి):

ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గురువారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. రోజువారీ కూలీ అన్నారపు భద్రయ్య (40) అడ్డా వద్ద తోటి కూలీలతో కలిసి పనికోసం ఎదురుచూస్తూ నిలబడి ఉండగా, ఒక్కసారిగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వాటర్ ట్యాంక్ ఎదుట కూలీలందరూ చూస్తుండగానే ఈ ఘటన జరిగింది. వెంటనే తోటి కూలీలు భద్రయ్య కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం తరలింపు కోసం అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించడంతో, ఫౌండేషన్ ప్రతినిధులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకున్నారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా, 2 టౌన్ పోలీసులు చేరుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించి భద్రయ్య మృతి చెందినట్లు ధ్రువీకరిస్తూ సర్టిఫికెట్ జారీ చేశారు. అనంతరం అన్నం ఫౌండేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులను ఒప్పించి, మృతుడి నేత్రదానం చేయించారు. ఆ తర్వాత మృతదేహాన్ని కామంచికల్‌లోని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఖమ్మం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలించిన

మున్సిపల్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 12 (జనంసాక్షి)

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాలు ప్రస్తుతం ఏయే దశల్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. స్లాబ్ స్థాయికి చేరుకున్న ఇళ్లు, గోడల నిర్మాణంలో ఉన్న ఇళ్లు, ప్లాస్టరింగ్, కలరింగ్ పనులు జరుగుతున్న ఇళ్ల వివరాలను పరిశీలించారు. అలాగే ఇళ్లకు అవసరమైన డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్, తాగునీటి కనెక్షన్ల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు. ప్రహరీ గోడల నిర్మాణ పనుల పురోగతిని కూడా సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పనులను వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



తోటి ఉద్యోగి కుటుంబానికి ట్రాన్స్‌కో సిబ్బంది ఆర్థిక చేయూత

ఖమ్మం, నవంబర్ 12 (జనంసాక్షి):

తోటి ఉద్యోగి మృతితో ఆపన్న స్థితిలో ఉన్న కుటుంబానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓఎంసీ సర్కిల్ టీజీ ట్రాన్స్‌కో ఉద్యోగులు అండగా నిలిచారు. అనారోగ్యంతో నవంబర్ 3న మృతి చెందిన ఉద్యోగి ఎం.డి. యాకూబ్ పాషా కుటుంబానికి రూ. 2,41,100 ఆర్థిక సహాయం అందించారు. 267 మంది ఉద్యోగులు సమకూర్చిన చెక్కును పాషా భార్య జరీనా సుల్తానా, కుమారులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.వి. కృష్ణారావు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ పాషా కుటుంబానికి సంస్థ, ఉద్యోగుల తరఫున అండగా ఉంటామని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తోటి ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవడం తమ సామాజిక బాధ్యతని ఏఈడీ బి. బాబు నాయక్ పేర్కొన్నారు.గతంలోనూ వివిధ ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉద్యోగుల కుటుంబాలకు రూ. 2.50 లక్షల నుంచి రూ. 5.02 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈలు పి. దాసు, ఎన్. అంజయ్య, ఎన్. నాగరత్నమ్మ, ఏఈడీలు ఆర్.వి. చారి, డి. సాంబశివరావు, కిరణ్, ఆర్టిజన్ కార్మికులు కె. సురేందర్ రెడ్డి, కె. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నారాయణదాసు శ్రావణ్ మృతి బాధాకరం

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పి.ఏ.పల్లి,నవంబర్ 12(జనంసాక్షి):

పి.ఏ.పల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు నారాయణదాసు వెంకన్న కుమారుడు శ్రవణ్ హైదరాబాదులోని నాగోల్ యందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పి.ఏ.పల్లి గ్రామంలో నారాయణదాసు శ్రావణ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రవణ్ మృతి అత్యంత బాధాకరమని ఆయన అన్నారు.





అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ శ్రావణ్ మృతి తనను తీవ్రంగా కలచివేసిందని,ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యెల్గురి వల్లపు రెడ్డి,సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్, మునగాల అంజిరెడ్డి,బోలిగోర్ల కొండల్, రమావత్ శ్రీను,పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

పాలెం గడ్డపై చెదరని 'బెల్లం' ముద్ర!

- పాతికేళ్లుగా పార్టీ జెండా మోస్తున్న కరడుగట్టిన కాంగ్రెస్ వాది
- ప్రలోభాలకు లొంగని నైజం..
- అధికార పక్షాన్ని ధీకొట్టి జడ్పీటీసీగా విజయం
- తండ్రి కన్నయ్య ఆశయ వారసుడిగా 'సీనన్న' ప్రజా ప్రస్థానం
- విధేయతకు అధిష్టానం పట్టం కట్టేనా?
- జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర చర్చ

తిరుమలాయపాలెం, (జనంసాక్షి):

అధికారం ఉంటే ఒకలా.. లేకపోతే మరోలా కండువాలు మార్చే నేటి అవకాశవాద రాజకీయాల్లో సిద్ధాంతమే ఊపిరిగా.. జెండానే అజెండాగా.. పాతికేళ్లుగా ఒకే పార్టీకి అంకితమైన నాయకులు అరుదుగా కనిపిస్తారు.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల రాజకీయాల్లో 'సీనన్న'గా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న బెల్లం శ్రీనివాస్ ఆ కోవకే చెందుతారు.. కాంగ్రెస్ కంచుకోటైన తిరుమలాయపాలెం గడ్డపై పార్టీకి వెన్నెముకగా నిలుస్తూ, నిత్యం ప్రజాసేవలో తరిస్తున్న ఆయన రాజకీయ ప్రస్థానం ఇప్పుడు జిల్లా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

తండ్రి బాటలో ఆదర్శ రాజకీయం

తన తండ్రి బెల్లం కన్నయ్య వారసత్వాన్ని అందిపుచ్చుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టిన శ్రీనివాస్, ఆరంభం నుంచీ విలువలకే ప్రాధాన్యమిచ్చారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, సహకార సంఘం డైరెక్టర్‌గా, అధ్యక్షుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ క్షేత్రస్థాయి ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములయ్యారు. ఏకంగా పాతికేళ్ల పాటు తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించి, కేడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారు.

అధికార హోరును తట్టుకుని.. జెండా ఎగురవేసి..

తెలంగాణలో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అధికార పార్టీ హవా నడుస్తున్న వేళ, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఒత్తిళ్లు, ప్రలోభాలు ఎదురయ్యాయి. అయినా బెల్లం శ్రీనివాస్ ఏనాడూ వెనకడుగు వేయలేదు. అధికార పక్షం వ్యూహాలను సమర్థవంతంగా తిప్పికొడుతూ, తిరుమలాయపాలెం జడ్పీటీసీగా పోటీ చేసి కాంగ్రెస్ జెండాను సగర్వంగా ఎగురవేశారు. కష్టకాలంలో పార్టీని వీడని నిఖార్సయిన నాయకుడిగా కార్యకర్తల్లో భరోసా నింపారు.

పదవుల కంటే ప్రజలే మిన్న

నాకు పదవులు ముఖ్యం కాదు.. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడమే నా రాజకీయ సంకల్పం అని నినదించే బెల్లం శ్రీనివాస్, మండలంలో తిరుగులేని నేతగా ఎదిగారు.



క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ, జిల్లా రాజకీయాల్లోనూ తనదైన క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.

అధిష్టానం గుర్తించేనా ?

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రస్తుత తరుణంలో, దశాబ్దాల పాటు పార్టీ కోసం రక్తం ధారపోసిన విధేయులకు సముచిత స్థానం దక్కాలనే డిమాండ్ కార్యకర్తల నుంచి బలంగా వినిపిస్తోంది. పాతికేళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజాబలం ఉన్న బెల్లం శ్రీనివాస్ సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి, జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగిస్తుందా లేదా అన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తికరంగా మారింది.



దెందుకూరు గ్రామ అభివృద్ధికి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ

దెందుకూరు గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరు

ఏర్పాటు పనులు ప్రారంభం

మధిర, నవంబర్ 12 (జనంసాక్షి):

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక కృషి, చొరవతో దెందుకూరు గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరయ్యాయి. ఈ విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను గురువారం మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట వెంకటకృష్ణ, దెందుకూరు గ్రామ సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు.మధిర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దెందుకూరు గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామ ప్రజల విద్యుత్ అవసరాలను గుర్తించి 220 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించడం గ్రామ అభివృద్ధిపై ఆయన చూపుతున్న ప్రత్యేక చొరవకు నిదర్శనంగా నిలుస్తోంది.దెందుకూరు గ్రామ అభివృద్ధికి ×మల్లు భట్టి విక్రమార్క× గారి సహకారం, ప్రత్యేక చొరవతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామానికి 220 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయించి ఏర్పాటు పనులు ప్రారంభించడంపై గ్రామ ప్రజలు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భద్రాచలంలో అదనపు సెషన్స్ కోర్టు ఏర్పాటు చేయాలి

- ఏజెన్సీ ప్రాంతాల కేసుల విచారణకు హైకోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలి

- జస్టిస్ కాజా శరత్‌కు బార్ అసోసియేషన్ వినతి



భద్రాచలం నవంబర్ 12 (జనంసాక్షి)

ఏజెన్సీ ప్రాంతాల్లో న్యాయవ్యవస్థను బలోపేతం చేసి, గిరిజన, గ్రామీణ ప్రజలకు సత్వర న్యాయం అందుబాటులోకి తీసుకురావాలని భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోరారు. ఈ మేరకు గురువారం సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీ అతిథి గృహంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాజా శరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పలు కీలక అంశాలతో కూడిన వినతిపత్రాలను సమర్పించారు. భద్రాచలం డివిజన్ పరిధిలో కేసుల సంఖ్య, భౌగోళిక విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని కక్షిదారుల సౌకర్యార్థం భద్రాచలం కేంద్రంగా అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే భద్రాచలం కోర్టు పరిధిలో క్రిమినల్ కేసులు అధిక సంఖ్యలో పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న ప్రథమ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ పోస్టులో పూర్తిస్థాయి న్యాయమూర్తిని తక్షణమే నియమించాలని కోరారు. రాజ్యాంగంలోని 244(1) అధికరణం, ఐదవ షెడ్యూల్ పరిధిలోని ఆదివాసీల రాజ్యాంగబద్ధమైన, చట్టబద్ధ మైన, సంప్రదాయ హక్కుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూ బదలాయింపు నిరోధక చట్టం, పీసా చట్టం, అటవీ హక్కుల చట్టాలకు సంబంధించిన కేసులను సమర్థవంతంగా విచారించి గిరిజనులకు సత్వర న్యాయం అందించేందుకు తెలంగాణ హైకోర్టులో ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయి, మంగపేట ప్రాంతాల ప్రజలు న్యాయస్థానాలకు వెళ్లేందుకు ఎదుర్కొంటున్న దూరాభారాలు, ఆర్థిక ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఏటూరునాగారం కేంద్రంగా కొత్తగా ప్రథమ శ్రేణి న్యాయ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని జస్టిస్ కాజా శరత్‌కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు సున్నం రమేష్, సీనియర్ న్యాయవాదులు ఎం.వి. రమణారావు, టి. చైతన్య, పామరాజు తిరుమలరావు, చీమల నరసింహారావు, కొరస కృష్ణార్జునరావు, సున్నం వెంకటరమణ, కారం రమేష్, కొరసా నరేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలి

బిజెపి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీపాంగులేటి సుధాకర్ రెడ్డి పిలుపు



కల్లూరు నవంబర్ 12(జనం సాక్షి)

త్వరలో రానున్నఖమ్మం? నల్గొండ? వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి విజయానికి పట్టభద్రులంతా సమిష్టిగా కృషి చేయాలని బీజేపీ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగలేటి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కల్లూరు పట్టణంలో ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బిజెపిజాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగలేటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న డాక్టర్ పొంగలేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలోఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు, ఆకాంక్షలను శాసనమండలిలో బలంగా వినిపించే గొంతుకగా బీజేపీ అభ్యర్థి నిలుస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావు, నున్న రవి,. కల్లూరుమండల అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల సేవలో నేషనల్ సేవా ఫౌండేషన్.. షహనాజ్ బేగంకు ఘన సన్మానం



అశ్వాపురం, నవంబర్ 12 (జనంసాక్షి):

అంతర్జాతీయ, ప్రతిభా పురస్కార గ్రహీత షహనాజ్ బేగంను నేషనల్ సేవా ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆరిఫా అండ్ రోషిని రీమా వృద్ధాశ్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు భోజనం, పండ్లు, తినుబండారాలు, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు.వృద్ధాశ్రమాన్ని సొంత ఆర్థిక వనరులతో నిర్వహిస్తూ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్న షహనాజ్ బేగం సేవలను ఫౌండేషన్ అధ్యక్షుడు అరిగెల చినబాబు కొనియాడారు. అంతర్జాతీయ అవార్డు గ్రహీతను సన్మానించడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తాము అందిస్తున్న సహాయం సముద్రంలో నీటిబొట్టుతో సమానమని, వృద్ధాశ్రమం చేస్తున్న సేవ సముద్రం అంత గొప్పదని ప్రశంసించారు.

రావిపద్మజచిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు నవంబర్ 12(జనం సాక్షి)



కల్లూరు మండలం,ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావి పాపారావు భార్య పద్మజా ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. గురువారం రావి పద్మజ దశదినకర్మ కార్యక్రమం ముగ్గు వెంకటాపురం గ్రామంలో జరిగింది. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పసుమర్తి చందర్రావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులుపొట్లు అర్జున్ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు బొల్లె పోగు రవి, పరిమి భరత్, పేరువంచ పంచాయతీ సర్పంచ్ కిసర నిర్మల మోహన్ రెడ్డి తదితరులతో కలసి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై రావి పద్మజా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రావి పాపారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు.ఈ కార్యక్రమం లో పలువురు కౌన్సిలర్స్ మండల నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో ఘనంగా అన్న సమారాధన

2,500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ

భద్రాచలం నవంబర్ 12 (జనంసాక్షి)

కార్తీక మాసం తొలి గురువారాన్ని పురస్కరించుకొని భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ షిరిడీ సాయిబాబా మందిరంలో గురువారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. డాక్టర్ రేపాక నాగేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 2,500 మంది భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, సాయిబాబా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేపాక నాగేశ్వరరావు సతీమణి ఆర్. స్వర్ణకుమారిని ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ శాలువాతో సత్కరించి, సాయిబాబా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షుడు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు చారగుండ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షలకు ఎంపికైన కాకతీయ వోకేషనల్ నర్సింగ్ నర్సులు



కొత్తగూడెం నవంబర్ 12 జనంసాక్షి

ఈ వారంలో గో సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో రామవరంలోని స్వర్ణ భారతి హై స్కూల్ నందు గోవిజ్ఞాన పరీక్షలు జిల్లా స్థాయిలో గో సేవా సంస్థ జిల్లా కన్వీనర్ కే.యాకయ్యస్వామి, మరియు సహాయకులు యోగ గురువు గుమలాపురం. సత్యనారాయణ పరీక్షలు నిర్వహించినారు .ఈ పరీక్షల యందు రాష్ట్రస్థాయికి కాకతీయ ఒకేషనల్ నర్సింగ్ నర్సస్ నుండి లకావత్ పావని (టేకులపల్లి)కే. వైష్ణవి,(ఇల్లందు), ఎం .శైలజ (భద్రాచలం), బి .భార్గవి (లక్ష్మీదేవి వల్లి) శ్రీనగర్, వీరందరూ రాష్ట్రస్థాయికి గో విజ్ఞాన పరీక్ష పోటీలకు ఎంపికైనందుకు ప్రిన్సిపల్ శ్రీమతి సంధ్య, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసినారు. రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొంది మొదటి బహుమతిగా లక్ష రూపాయలు లేదా రెండవ బహుమతి 50,000 లేదా మూడో బహుమతి 25000 గెలిచి రావాలని కోరుతూ అభినందనలు తెలియజేసినారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిత్తలూరులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖ ప్రారంబించిన చైర్మన్ ప్రతాప్ రెడ్డి

శాలిగౌరారం, నవంబర్ 12(జనం సాక్షి)

గ్రామీణ ప్రాంత ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంకును వినియోగించుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రతాప్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చిత్తలూరు గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన శాఖను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలను అందించడంతో పాటు, రైతులకు, ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేయడమేలక్ష్యమని పేర్కొన్నారు.రైతులకు అన్ని రకాల లోన్స్ తో పాటు,చిన్న తరహా వ్యాపారాలకు,నూతన వాహనాల కొనుగోలు కు,విదేశాల్లో చదువుకునే పిల్లలకు ఎడ్యుకేషన్ లోన్స్ తదితర లోన్స్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ గిరగాని వెంకన్న,మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి,రీజనల్ మేనేజెర్ కె.శివ కుమార్,అడ్వాన్స్ మేనేజర్ కరుణాకర్ రెడ్డి,సీనియర్ మేనేజర్ సిహెచ్ వెంకటేష్,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అలుగుబెల్లి అజయ్,క్యాషియర్ తాళ్లపల్లి రవికుమార్,జబ్బార్,1 వార్డు సభ్యురాలు పీర్నాయకం సునీత,పీర్నాయకం రమేష్,దాసరి దేవ చిత్తం,ఎర్ర రాజు, బ్యాంకు సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు ప్రాధాన్యత.. యూనిస్ ఖాన్ ప్రత్యేక చొరవ

ప్రతి వీధిలో పారిశుద్ధ్య పనులు.. ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన



అన్నపురెడ్డిపల్లి నవంబర్ 12 జనంసాక్షి

గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా నర్సాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి యూనిస్ ఖాన్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు.



ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను ప్రతి వీధిలో పర్యవేక్షిస్తూ చెత్త సేకరణ పనులు నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇళ్ల వద్ద నీటి పంపుల ద్వారా వృథాగా బయటకు పోతున్న నీటిని గుర్తించి, వాటికి మూతలు ఏర్పాటు చేయించారు. వృథాగా పోయే నీటిని నిల్వ చేసుకునేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని గృహ యజమానులకు అవగాహన కల్పిస్తున్నారు. అలాగే గ్రామ రైతులు పొలాలకు వెళ్లేందుకు, అంతిమయాత్రలు నిర్వహించేందుకు ఇబ్బందిగా మారిన వీధిలోని బురదను తొలగించి, వృథా నీరు నిల్వ ఉండకుండా కాలువ తీయించి చెరువులోకి మళ్లించేలా చర్యలు చేపట్టారు. పారిశుద్ధ్య నిర్వహణతో పాటు నీటి సంరక్షణ, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతూ పంచాయతీ కార్యదర్శి యూనిస్ ఖాన్ గ్రామాభివృద్ధిలో తనదైన చొరవ చూపుతున్నారు.

అమ్మవారి హుండీ ఆదాయం లెక్కించిన అధికారులు



కనగల్లు, నవంబర్ 12 (జనంసాక్షి)

మండలంలోని ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి హుండీ ఆదాయాన్ని పాలకమండలి సమక్షంలో గురువారం ఆలయ ప్రాకార మండపంలో అధికారులు లెక్కించారు. 90 రోజులకు గాను 16 లక్షల 46వేల 983 రూపాయల హుండీఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, కార్యనిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటలక్ష్మి, ధర్మకర్తలు గణేష్ మోహన్, శంకర్ రెడ్డి, కే పరమేష్, ఎన్ యాదగిరి, పి సత్యనారాయణ, తిరుపతయ్య, మహేష్, సైదులు, కే శ్రీను, వెంకన్న, వెంకటేశ్వర్లు, రమేష్, రమణ, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ లు కే ఉపేందర్ రెడ్డి, రాజయ్య, జెనాగరాజుసిబ్బందివెంకటయ్య సిహెచ్ శ్రీకర్, రాజు, రవి, శ్రీ సాయి దుర్గ సేవ ట్రస్టులు సభ్యులు, పాల్గొన్నారు.

సాధారణ కాన్పుల సంఖ్యను పెంచాలి

డి సి హెచ్ ఎస్ సూర్య శ్రీ రావు



రామన్నపేట, నవంబర్ 12 (జనంసాక్షి):

ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ (సాధారణ కాన్పుల) డెలివరీల సంఖ్యను పెంచేందుకు వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని డి సి హెచ్ ఎస్ వై సూర్య శ్రీ రావుసూచించారు.

గురువారం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. వార్డులలో ఓపి విభాగంలో తిరిగి రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని వైద్య సేవలు, ప్రసవాల పరిస్థితి వైద్యులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. గురువారం ఒక్కరోజే ఆస్పత్రిలో ఐదు కాన్పులు నిర్వహించడం పట్ల వైద్యులను అభినందించారు . రోగులకు అందుబాటులో ఉంటూ ఇంకా మెరుగైన మంచి సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. గర్భిణులకు అవసరమైన వైద్య సేవలను సకాలంలో అందిస్తూ, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, మందుల లభ్యత, రోగులకు అందుతున్న సేవల పై సంతృప్తి వ్యక్తం చేశారు. రేడియాలజిస్ట్ లేకపోవడం వల్ల స్కానింగ్ కు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారని వైద్యులు ఆమె దృష్టికి తీసుకురాగా త్వరలోనే రేడియాలజిస్టును నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పుస్తక పఠనంతోనే విజ్ఞానం..

ఉన్నత శిఖరాలకు బాటలు..

విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలి: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

భద్రాచలం నవంబర్ 12 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పుస్తకాలు విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు జీవితానికి సరైన దిశానిర్దేశం చేస్తాయని, పుస్తక పఠనం అలవర్చుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. విద్యార్థి దశ నుంచే పుస్తకాలను మంచి స్నేహితులుగా భావించి చదివే అలవాటు పెంచుకోవాలని సూచించారు. భద్రాచలంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రంథాలయంలో పుస్తకాన్ని చదివి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకూడదని అన్నారు. వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదవడం వల్ల సమాజంపై అవగాహన పెరగడంతో పాటు విశ్లేషణాత్మక ఆలోచనా విధానం, సృజనాత్మకత అభివృద్ధి చెందుతాయని వివరించారు. ముఖ్యంగా బాలికలు చిన్ననాటి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని విద్యారంగంలో ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, మూడో వార్డు సభ్యురాలు బొంత రమణ, జిల్లా గ్రంథాలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు కు ఎంపికైన చిరంజీవి చాట్ల



చందంపేట నవంబర్ 12(జనంసాక్షి)

చందంపేట మండలం చిత్రియాల పంచాయతీకి చెందిన సర్పంచ్ గత సంవత్సర కాలంగా చేస్తున్నటువంటి వివిధ రకాల పనులను,విద్యా, వైద్యం మరియు సామాజిక సేవ కార్యక్రమాల ఆధారంగా పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది .ఈ అవార్డు జాతీయ బహుజన సాహిత్య అకాడమీ (బాం) ఆధ్వర్యంలో ఈ నెల 15 తేదీన దేశ రాజధాని ఢిల్లీ లో నిర్వహించే 20 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా చిత్రియాల గ్రామ పంచాయతీ సర్పంచ్ చిరంజీవి చాట్ల గారు 28 రాష్ట్రాల డెలిగేట్స్ ముందు జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకోనున్నారు .ఈ సందర్భంగా చిరంజీవి చాట్ల గారు మాట్లాడుతూ నాకు ఈ అత్యున్నత పురస్కారాన్ని తీసుకు రావడానికి నా గ్రామ ప్రజలే ప్రధాన కారణం అని ఇది నా ఒక్కడికి దక్కిన గౌరవం కాదు గ్రామ ప్రజలందరికి దక్కిన గౌరవం అని తెలియజేశారు

రైతుల సంక్షేమమే లక్ష్యంగా డీసీసీబీ నిర్ణయాలు

ఖమ్మం జిల్లా సహకార బ్యాంకు 129వ మహాజనసభలో కీలక తీర్మానాలు

ఖమ్మం, నవంబర్ 12 (జనంసాక్షి):
ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) 129వ మహాజనసభ గురువారం బ్యాంకు ప్రధాన కార్యాలయంలో పీఐసీ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2025-26 వార్షిక నివేదిక, ఖర్చులు, లాభాల కేటాయింపులు, స్టాట్యూటరీ ఆడిట్ నివేదికలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఏ క్లాస్ సంఘాలకు డివిడెండ్ చెల్లింపు, ఉద్యోగులకు ఇన్సెంటివ్, నాబార్డ్ అంబ్రెల్లా ప్రాజెక్టులో భాగంగా నూతన సీబీఎస్ పినాకిల్‌కు మైగ్రేషన్ తదితర అంశాలకు ఆమోదం లభించింది.సమావేశంలో పలువురు సంఘాల అధ్యక్షులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాభావం, ఎల్‌నినో ప్రభావంతో నష్టపోయిన రైతులకు రుణాలపై వడ్డీ రాయితీతో పాటు మారిటోరియం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పామ్ ఆయిల్ కలెక్షన్ కేంద్రాల ఏర్పాటు, సంఘాల్లో సోలార్ ప్లాంట్ల స్థాపన, ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించి దళారుల నుంచి రైతులను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల జీవనోపాధి దెబ్బతిన్నందున వారికి కూడా ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

మోటాపురం సంఘ అధ్యక్షుడు భాగం హేమంతరావు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా 4 శాతం వడ్డీ రాయితీ కల్పించాలని కోరారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షుడు మామిడి వెంకటేశ్వర్లు మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు.
ఈ సందర్భంగా సంఘాల అధ్యక్షులు బేతుపల్లి చెరువు రెస్క్యూ ఆపరేషన్‌లో కలెక్టర్ పనితీరును అభినందించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో పామ్ ఆయిల్ సాగు అభివృద్ధికి కృషి జరగడం రైతులకు ప్రయోజనకరమని పేర్కొన్నారు.సంఘాల అధ్యక్షుల విజ్ఞప్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ బ్యాంకు సీఈఓను ఆదేశించారు. బ్యాంకు సీఈఓ ఎన్. వెంకట ఆదిత్య మాట్లాడుతూ బ్యాంకు తీసుకునే ప్రతి నిర్ణయం రైతుల సంక్షేమం, సహకార సంఘాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకునే ఉంటుందని తెలిపారు. సంఘాల అధ్యక్షులు బ్యాంకుతో సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు.ఈ సమావేశంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సహకార అధికారులు జి. గంగాధర్ రావు, ఏ. శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లారావు, బ్యాంకు





డీజీఎం జి. ఉదయశ్రీ, జి. వేణుగోపాల్ రావు, ఎం. సర్వేశ్వరరావు, వివిధ సహకార సంఘాల అధ్యక్షులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



పాఠశాలలో సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

విద్యార్థులు, ఉపాధ్యాయుల హర్షం

అన్నపురెడ్డిపల్లి నవంబర్ 12 జనంసాక్షి
మండల పరిధిలోని రాజపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ నీల, గ్రామ పెద్దలు దుబాకుల రాము, భీమిరెడ్డి వెంకటరామిరెడ్డి, వార్డు సభ్యుడు నేరేళ్ల లాలయ్య పనులను ప్రారంభించారు.పాఠశాల ఆవరణలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల రాకపోకలకు సౌకర్యం కలగనుంది. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్, ప్రధానోపాధ్యాయుడు చల్లా భాస్కర్, రమేష్, చినముత్యం, నాగుకుమార తదితరులు పాల్గొన్నారు.

వైరా పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

దిశా నిర్దేశం చేసిన కమిషనర్

ఖమ్మం టౌన్ నవంబర్ (12) జనంసాక్షి



వైరా పోలీస్ స్టేషన్ న ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులకు. దిశా నిర్దేశం చేశారు విధి నిర్వహణ లో అప్రమత్తత. కేసుల దర్యాప్తులో వేగం. ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించటమే లక్ష్యంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం వైరా పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారూఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని రికార్డ్ లు సిబ్బంది పని తీరు కేసుల దర్యాప్తు పురోగతి నీ.పరిశీలించారుపెండింగ్ లో ఉన్న దర్యాప్తు లోని కేసులను నిర్దిష్ట కాలపరిమితి లోపూర్తిచేసి . నేరాల దర్యాప్తులో జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు కేసు. పురోగతి నీ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూన్యాయంజరిగేలాచూడలన్నారు పోలీస్ స్టేషన్ కు వచ్చే పిరాధుధారులతో మర్యాద గా వ్యవహరిస్తు వారి సమస్య ల ను సత్వరమే పరిష్కరించేలాబాధ్యతాయుతంగా. విధులు నిర్వహించాలని. స్పష్టం చేశారు సి సి టి ఎన్ ఎస్ లోకేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్. చేయాలని . మారక ద్రవ్య లఅక్రమ రవాణా వినియోగం నియంత్ర పైప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు సైబర్. నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ నేరాల బారిన పడకుండా అప్రమత్తత చేయాలన్నారు రహదారి భద్రత చర్యలు పటిష్ఠంగా అమలు. చేస్తు ప్రమాదాల.నివారణకు కృషిచేయాలన్నారు అనంతరం పోలీస్ స్టేషన్ కువచ్చినపిర్యాదు. దారులతో పోలీస్ కమిషనర్ స్వయంగా మాట్లాడివారి సమస్య లను అడిగి తెలుసుకున్నార ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటారు.

బేతంపూడి , మాల బంజరు గ్రామ పంచాయతీ బిల్డింగుల ప్రారంభోత్సవం

హాజరైన కూనంనేని, పసుపులేటి వీరబాబు

బేతంపూడి నవంబర్12 (జనంసాక్షి):
ఈరోజు సుజాతనగర్ మండలంలోని బేతంపూడి పంచాయతీ, మాల బంజర పంచాయితీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యొక్క సహకారంతో ఓఓం సాంబశివరావు గారు కొత్తగూడెం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.





అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి, నవంబర్12 (జనంసాక్షి):
అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కామేపల్లి రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన చేయూత పింఛన్లు,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సభలో ఆయన మాట్లాడుతూ అణగారిన బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వాటిని పేదలకు అందించి ఆదుకుంటుందని స్పష్టం చేశారు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు.రాష్ట్రంలో దశాబ్ద కాలంగా ఏళ్ల తరబడి నిలిచిపోయిన పింఛన్ల పంపిణీ కి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా నాలుగు లక్షల 50 వేల మందికి పింఛన్లు తమ ప్రభుత్వం మంజూరు చేసిందని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అన్ని అమలు చేస్తూ వస్తున్నామని దీన్ని చూసి ఓర్వలేని బి.ఆర్.ఎస్,బిజెపి నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ పార్టీలకు ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన ఆ నాయకుల బుద్ధి మారలేదని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు అభివృద్ధి



సంక్షేమం కోసం తమ ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో సూచనలు సలహాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామ సీమల నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

గ్రామ సీమల నిరంతర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కనకయ్య తెలిపారు.మండలంలోనిరామకృష్ణ పురం గ్రామంలో 39 లక్షల రూపాయల ఉపాధి పథకం నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో నివసించే ప్రజలు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి ఎంపీడీవో సోమలాల్,తహసిల్దార్ శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్ల పూడి రాంబాబు, సర్పంచులు అజ్మీర బుల్లి హరి, అజ్మీర్ ధ్వాలి చిన్న,గుగులోతు రమాదేవి రవి, బానోత్ కమల. ఉపసర్పంచ్ ఆలోత్ తార శివ నాయక్.డిసిసి జిల్లా కార్యదర్శులు షేక్ పత్తేహమద్, గింజల నరసింహారెడ్డి, ఎంపీడీవో ఆఫీసు సూపర్డెంట్ నరేంద్ర,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరెం రవి టి శివయ్య,డి హనుమంతరావు, మాజీ ఎంపీపీ మాలోత్ సరిరాం నాయక్,బొడ్డు లక్ష్మీనారాయణ. దొడ్డిగర్ల సుందరం, రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో మురుగునీటి శుద్ధి కర్మాగారానికి స్థల పరిశీలన

- ప్రజా మరుగుదొడ్ల పునరుద్ధరణ, పట్టణ సుందరీకరణ పనులు వేగవంతం చేయాలి
- సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశం

భద్రాచలం నవంబర్ 12 (జనంసాక్షి)

భద్రాచలం పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి మురుగునీటి శుద్ధి కర్మాగారం నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కర్మాగార నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించి, సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం పీఆర్ డీఈలు, సర్వేయర్లతో కలిసి గోదావరి కరకట్ట సమీపంలోని భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి దేశవిదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారని, వారికి స్వచ్ఛమైన తాగునీటితో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం



పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో జరుగుతున్న ప్రజా మరుగుదొడ్ల పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ప్రజలకు చల్లని తాగునీరు అందించే ఏర్పాట్లు, మురుగునీటి కాలువలపై మూతల ఏర్పాటు, పరిసరాల సుందరీకరణ, రహదారులపై గుంతల మరమ్మతు పనులను తనిఖీ చేశారు. పనులన్నీ నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం భద్రాచలం బస్టాండ్‌ను సందర్శించి ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రయాణికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, భద్రాచలం తహసీల్దార్ రవికుమార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

దేవరకొండలో రూ.2.14 కోట్ల విలువైన 339 చెక్కుల పంపిణీ

దేవరకొండ, నవంబర్ 12 (జనంసాక్షి):

పేదలకు మెరుగైన వైద్యం, ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో 209 మంది లబ్ధిదారులకు రూ.84 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, 130 మందికి రూ.1.30 కోట్ల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 339 మందికి రూ.2.14 కోట్ల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిమ్స్ ఆసుపత్రిలో ఎల్ఓసీ ద్వారా పేదలు ఉచిత వైద్య సేవలు పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని తెలిపారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్‌బీసీతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టుల ద్వారా దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నరసింహ, హనుమంతు వెంకటేష్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







ఉమ్మడి నల్గొండ జిల్లా స్పీడ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి

చిట్యాల, నవంబర్ 12 (జనం సాక్షి):

నల్గొండ జిల్లాలో స్పీడ్ హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ స్పీడ్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన కమిటీని నియమించింది. ఇందులో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా మంద వేణుగోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏలుగు చంద్రశేఖర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంద వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, మెరుగైన శిక్షణ అందించడంతో పాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో జిల్లా జట్టు రాణించేలా కృషి చేస్తానని తెలిపారు. నూతన కమిటీ నియామకంపై క్రీడాకారులు, క్రీడా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

పట్టణ ఎస్ఐ : హనుమాన్ నాయక్

హుజూర్ నగర్ నవంబర్ 12 (జనంసాక్షి):



పట్టణంలోని పెరల్ స్కూలు విద్యార్థులకు గురువారం పట్టణ ఎస్ఐ హనుమాన్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనుమాన్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, రోడ్ల పై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు, పాఠశాలకు వెళ్లేటప్పుడు విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే డ్రగ్స్ వాడుతున్నా, మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పెరల్ స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది విజయ్, మహేష్ , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ స్థాయికి యరగండ్లపల్లి కీర్తి!

మర్రిగూడ, నవంబర్ 12(జనం సాక్షి)

ఒక గ్రామం అభివృద్ధి చెందాలంటే పెద్ద పెద్ద హామీలు కాదు.. ప్రజల అవసరాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పనిచేసే నాయకత్వం అవసరం. గ్రామ ప్రజల కష్టాలను తన బాధ్యతగా భావిస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ ఇప్పుడు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. ఆయన చేపట్టిన గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ, సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారానికి ఎంపిక కావడం యరగండ్లపల్లి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.

పదవి చేపట్టిన రోజే సేవకు శ్రీకారం!

సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన రోజే గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని అత్యవసర వైద్య సేవల వాహనాన్ని అందించడం సంతోష్ యాదవ్ ప్రాధాన్యతలను చాటిచెప్పింది. అత్యవసర వైద్య పరిస్థితుల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం గ్రామంలో ప్రత్యేక చర్చనీయాంశమైంది. పదవి అనేది హోదా కోసం కాదు.. ప్రజలకు సేవ చేసే బాధ్యత అనే సందేశాన్ని తన తొలి కార్యక్రమంతోనే చాటారు. అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యత గ్రామాభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రహదారులు, మురుగునీటి కాలువలు, వీధి దీపాలకే పరిమితం కాకూడదనే ఆలోచనతో విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, తాగునీరు, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తున్నారు. గ్రామ ప్రజలను అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తూ సమష్టి కృషితో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

సామాజిక సేవలో ప్రత్యేక ముద్ర



ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత వంటి సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిసరాల పరిశుభ్రత, సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించేందుకు చేపడుతున్న కార్యక్రమాలు ఆయన సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

కేంద్ర బృందం సందర్శనతో మరింత గుర్తింపు

యరగండ్లపల్లిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం, గ్రామ ప్రగతి, భవిష్యత్తు ప్రణాళికలను పరిశీలించేందుకు వి.బి.–గ్రామ్‌జీ కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించడం ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్ర బృందం దృష్టి సారించడం గ్రామానికి మరింత గుర్తింపు తీసుకొచ్చింది.

ఢిల్లీలో జాతీయ పురస్కార స్వీకారం

వల్లంల సంతోష్ యాదవ్ జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారానికి ఎంపిక కావడం యరగండ్లపల్లి గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. నవంబర్ 15న ఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా సంతోష్ యాదవ్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలకు లభించిన ఈ గుర్తింపు ఆయనపై మరింత బాధ్యతను పెంచనుంది.

- గ్రామాభివృద్ధిని లక్ష్యంగా.. ప్రజాసేవే మార్గంగా ముందుకు సాగుతున్న సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్
- జాతీయ ఉత్తమ సర్పంచ్ పురస్కారానికి ఎంపిక..
- గ్రామాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలకు జాతీయ స్థాయి గుర్తింపు

వ్యక్తికి పురస్కారం.. గ్రామానికి గౌరవం!

ఒక గ్రామ సర్పంచ్‌గా ప్రారంభమైన ప్రయాణం జాతీయ స్థాయి గుర్తింపు వరకు చేరడం యరగండ్లపల్లి గ్రామ చరిత్రలో ప్రత్యేక ఘట్టంగా నిలవనుంది. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని సంతోష్ యాదవ్ పేర్కొంటున్నారు.

గ్రామం బాగుంటేనే దేశం బాగుంటుందనే భావనతో స్థానిక అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సాగుతున్న ఈ ప్రయాణం యరగండ్లపల్లికి కొత్త గుర్తింపును తీసుకొస్తోంది. ఢిల్లీ వేదికపై అందుకోనున్న జాతీయ పురస్కారం ఒక వ్యక్తికి దక్కిన గౌరవమే కాదు.. యరగండ్లపల్లి ప్రజలందరి ఆనందానికి, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలవనుంది.





గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూస్తాం

జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్

కొండమల్లేపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి):

షెడ్యూల్డ్ తెగల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ నాయక్ తెలిపారు. గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గాజినగర్‌లో ఎస్టీ ప్రజల సమస్యలపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీల హక్కుల పరిరక్షణకు చట్టాలు ఉన్నాయని బాధితులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. గాజినగర్‌లో నెలకొన్న రోడ్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌అండ్‌ఆర్ కింద భూములు కోల్పోయిన బాధితుల వివరాలు సేకరించాలని, భూ సమస్యలను పరిశీలించి శుక్రవారం నాటికి పరిష్కారం చూపాలని సూచించారు. ఎస్టీల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఆన్‌లైన్ ఫిర్యాదులను సైతం ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎన్సీఎస్టీ డైరెక్టర్ కళ్యాణ్ రెడ్డి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాహుల్, ఆర్డీఓ వన జారని, స్థానిక సర్పంచ్, జిల్లా, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రీ ప్రైమరీ విద్యకు పటిష్ట పునాది..

ఈసీసీఈ తరగతి గది ప్రారంభం

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ పున్నమ్మ

తిరుమలగిరి (సాగర్) నవంబర్ 12 (జనంసాక్షి):

తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో సమగ్ర శిక్ష నల్లగొండ ఆధ్వర్యంలో ఈసీసీఈ (ఇఅఅఇ) ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని స్థానిక సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూచిన్నారులకు బాల్యదశ నుంచే నాణ్యమైన విద్య అందించడం ఎంతో ముఖ్యమని, ప్రీ ప్రైమరీ విద్య ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని పేర్కొన్నారు. చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాటల ద్వారా విద్యాబోధన అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ప్రత్యేక తరగతి గదుల ఏర్పాటు ద్వారా విద్యార్థులకు ప్రాథమిక విద్య మరింత సులభంగా, ఆసక్తికరంగా మారుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొనమంచిలి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. మాధవి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, రావుల విజయలక్ష్మి, మొక్క పరుశురాం గౌడ్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ గుండెబోయిన తేజ, ఆయా వన్నెకంటి అనిత తదితరులు పాల్గొన్నారు.



సామాజిక భద్రతా పథకాలను ప్రజలు

సద్వినియోగం చేసుకోవాలి

జాజిరెడ్డిగూడెం (జనం సాక్షి):

సామాజిక భద్రతా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ) మేనేజర్ ఎన్. వెంకటరమణాచారి కోరారు. జన సురక్ష కార్యక్రమంలో భాగంగా బొల్లంపల్లి గ్రామానికి చెందిన వంగాల ఎల్లమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె భర్త అంజయ్యకు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద రూ. 2లక్షల బీమా చెక్కును అర్వపల్లిలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ వై.సరిత, సీఎస్ఏ టి.వంశీకృష్ణ, ఓపీసీ హెచ్.గిరిబాబు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు ఎన్. నరేష్, కె.విజయ్, కె.ప్రవీణ్, ప్రజలు పాల్గొన్నారు.

తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి గా మహమ్మద్ మునవర్ హుస్సేన్



తుంగతుర్తి నవంబర్ 12 (జనం సాక్షి) తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా మొహమ్మద్ మునవర్ హుస్సేన్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు, ఈయన గతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో పనిచేస్తూ బదిలీపై తుంగతుర్తి కోర్టుకు వచ్చారు, ఈ మేరకు తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్యపర్తి జ్ఞాన సుందర ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించి సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సహకారంతో సత్వర న్యాయానికి కృషి చేస్తానని అన్నారు న్యాయవాదులు కూడా న్యాయవ్యవస్థ గౌరవ ప్రతిష్టలను కాపాడుతూ కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ టి. హరి చరణ్, జాయింట్ సెక్రెటరీ మల్లెపాక రవి, సీనియర్ న్యాయవాదులు జె. కుమారస్వామి, కె. వెంకటేశ్వర్లు, టి. సత్యనారాయణ, ఎస్.కె. వజీర్, బి. ప్రతాప్, వేణు రాజ్ యాదవ్, జె. చంద్ర మౌళి, నాగరాజ్, రాజారాం, ఓర్సు రాజు, సైదులు, శ్రీనివాస్ తదితర న్యాయవాదులతో పాటు కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కందుల రాజు రెడ్డి మృతి బాధాకరం

దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

పి.ఏ.పల్లి,నవంబర్ 12(జనంసాక్షి):

పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన కందుల రాజు రెడ్డి మృతి అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం అంగడిపేట గ్రామంలో కందుల రాజు రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రమావత్ రవీంద్ర కుమార్ వారికి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా రాజు రెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యెల్గరి వల్లపు రెడ్డి,సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి,మునగాల అంజిరెడ్డి,ఎర్ర యాదగిరి, రమావత్ శ్రీను,అంతి రెడ్డి,బోలిగోర్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు.






నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు..

ఎస్సై రావుల నాగరాజు

నూతనకల్ నవంబర్ 12(జనంసాక్షి)

మండల పరిదిలో ని మాచనపల్లి వాగు నుండి యదేచ్ఛగా అక్రమంగా ఇసుకను తరలించేందుకు ప్రయత్నించిన నాలుగు ట్రాక్టర్లను నూతనకల్ పోలీసులు సీజ్ చేశామని నూతనకల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు గుర్తించిన ట్రాక్టర్లను అదుపులోకి తీసుకోన్నారు. సీజ్ చేసిన ట్రాక్టర్లు తిరుమలాయపాలెం మండలం ముజాయిదిపురం గ్రామానికి చెందినవిగా గుర్తించారు.ఈ ఘటనపై వాహన యజమానులు, డ్రైవర్లపై ఇసుక దొంగతనానికి సంబంధించిన సెక్షన్లతో పాటు ప్రజా ఆస్తుల నష్టం నివారణ చట్టం?పీడీపీపీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులైన సహజ వనరులను అక్రమంగా తరలించడం,ఇసుక దొంగతనాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



ఈ నెల 27న దేవరకొండ పెద్ద దర్గా ఉర్సు ఉత్సవాలు

మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఉర్సు..

భక్తులకు అన్ని ఏర్పాట్లు

దేవరకొండ, నవంబర్ 12 (జనం సాక్షి):

దేవరకొండ పట్టణంలోని ప్రసిద్ధ హజరత్ హాజీ హఫీజ్ మహమ్మద్ దుర్వేష్ ఖాద్రి ఖాదర్ షా వలి పెద్ద దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 27, 28 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు దర్గా ముతవల్లీలు తెలిపారు. హిందూ, ముస్లింలు కులమతాలకు అతీతంగా పాల్గొనే ఈ ఉర్సు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది.ఈ నెల 27న ఎర్రారం గ్రామం నుంచి గంధం ఊరేగింపుగా బయలుదేరి సాయంత్రం 7 గంటలకు దేవరకొండ పెద్ద దర్గాకు చేరుకోనుంది. 28న దర్గా వద్ద దీపారాధన, జాతరతో పాటు ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ ఉర్సు ఉత్సవాలకు నల్గొండ జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దర్గా ముతవల్లీలు నెంబర్దార్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మొహమ్మద్ ఫయాజుద్దీన్, మొహమ్మద్ రఫీక్ కోరారు.

జనంసాక్షి

పుట్టిన ఊరికి కోట్లాది రూపాయల ఆస్తుల ధార!

విదేశాల్లో ఉన్నా.. సొంతూరి అభివృద్ధికి అండగా ఎన్నారై గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి

గ్రామాభివృద్ధికి 22 ఎకరాల భూమి.. శివాలయ నిర్మాణానికి రూ.1.50 కోట్లు.. హరేకృష్ణ సంస్థకు 20 ఎకరాల విరాళం

ఘనంగా సన్మానించిన సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గం

మర్రిగూడ, నవంబర్ 12 (జనంసాక్షి)

పుట్టిన ఊరిపై మమకారం.. సొంత గ్రామ ప్రజలపై అభిమానం.. సమాజ సేవ పట్ల అంకితభావం.. ఇవన్నీ కలగలిపిన దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు ఎన్నారై గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి. విదేశాల్లో స్థిరపడినప్పటికీ తన మూలాలను మరువకుండా మర్రిగూడ గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయల విలువైన భూములు, ఆస్తులను విరాళంగా అందజేస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు.మర్రిగూడ గ్రామానికి చెందిన గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ తన సొంత ఇంటి స్థలాన్ని గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం విరాళంగా అందజేశారు. అంతేకాకుండా మర్రిగూడ మండల కేంద్రంలోని 22 ఎకరాల భూమిని గ్రామభారతికి అందజేసి గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందించారు.

శివాలయ నిర్మాణానికి రూ.1.50 కోట్లు

గ్రామ ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా శివాలయ నిర్మాణానికి తన సొంత నిధుల నుంచి సుమారు రూ.1.50 కోట్లు వెచ్చించి ఆలయ నిర్మాణానికి సహకరించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంతో పాటు భక్తుల ఆకాంక్షలకు ప్రాధాన్యతనిస్తూ ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

హరేకృష్ణ సంస్థకు 20 ఎకరాల భూమి విరాళం

రంగారెడ్డి జిల్లా మాల్ ప్రాంతంలో తనకు ఉన్న 20 ఎకరాల భూమిని శ్రీకృష్ణ భగవానుని సేవలో నిమగ్నమైన హరేకృష్ణ సంస్థకు విరాళంగా అందజేశారు. ఇలా గ్రామాభివృద్ధి నుంచి ఆధ్యాత్మిక సేవల వరకు తన ఆస్తులను సమాజ శ్రేయస్సు కోసం వినియోగిస్తూ దాతృత్వానికి కొత్త అర్థం చెబుతున్నారు.

మధుసూదన్ రెడ్డి సేవలు ఆదర్శనీయం: సర్పంచ్

ఈ సందర్భంగా మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్ మాట్లాడుతూ.. విదేశాల్లో స్థిరపడినప్పటికీ పుట్టిన ఊరిపై మమకారం, గ్రామ ప్రజలపై అభిమానం మరువ కుండా విలువైన ఆస్తులను గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు అందించడం అభినందనీయ మన్నారు. ఇలాంటి సేవాభావం కలిగిన దాతల సహ కారం గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి, సమాజానికి గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి అందించిన విశేష సేవలను గుర్తిస్తూ సర్పంచ్



వీరమళ్ళ శిరీష లోకేష్ గౌడ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సంపదను సంపాదించడం గొప్పతనం.. సంపాదించిన సంపదలో కొంత భాగాన్ని సొంతూరి అభివృద్ధికి, సమాజ సేవకు వినియోగించడం అంతకంటే గొప్పతనం. విదేశాల్లో ఉన్నా మాతృభూమిపై మమకారంతో సేవలందిస్తున్న గుమ్మకొండ మధుసూదన్ రెడ్డి దాతృత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు కొనియాడారు.

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు

- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు
- ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన
- పిఎం రహత్ స్కీమ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పి నరసింహ

సూర్యాపేట (జనంసాక్షి):

పోలీసు అధికారుల నెలవారీ సమీక్షలో భాగంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట డివిజన్ పరిధి పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేసుల దర్యాప్తులో నాణ్యత, పెండింగ్ కేసుల పరిష్కారం, ఎన్‌బీడబ్ల్యూ ఎగ్జిక్యూషన్, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజా భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన తీవ్రమైన, అతి తీవ్రమైన, మిస్సింగ్, ఎన్‌బీడబ్ల్యూ కేసుల దర్యాప్తు పురోగతిని ఎస్పీ సమీక్షించారు.ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిర్ణీత గడువులోగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మిస్సింగ్ కేసుల ఛేదన, నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో శాస్త్రీయ ఆధారాలను సేకరించి, నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టాలన్నారు.నేరస్తులకు న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే పోలీసులపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుందని నేరాలు తగ్గుతాయని పేర్కొన్నారు. దర్యాప్తు సమయంలో ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న అత్యాధునిక సాంకేతికత, రాష్ట్ర పోలీసు శాఖ అందించిన టూల్స్ సద్వినియోగం చేసుకుని కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేస్తూ, నిందితులను శిక్షలు పడేలా పని చేయాలని ఆదేశించారు.

పిఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం రహత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 38 ఆసుపత్రులను గుర్తించారని,ప్రమాద బాధితులకు ఉచిత అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు, కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.పోలీస్ అధికారులకు కేటాయించిన పోలీసు వాహనాలను తనిఖీ చేసిన నిర్వహణ, పనితీరును పరిశీలించారు. ప్రతి వాహనానికి క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించి, అత్యవసర సమయాల్లో తక్షణమే వినియోగించుకునేలా సిద్ధంగా ఉంచాలని డ్రైవర్లను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు సత్యయ్య, ప్రసన్న కుమార్, సైబర్ సెక్యూరిటీ సెల్ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శివ కుమార్, డిసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుం అలి, జిల్లా ఇన్‌స్పెక్టర్లు నాగేశ్వరరావు, వెంకటయ్య, ఉపేందర్ రావు, రాజశేఖర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



శెట్టిపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

నవ వరుడు దుర్మరణం

మాడుగులపల్లి, నవంబర్ 12 (జనం సాక్షి):



వేములపల్లి మండల పరిధిలోని శెట్టిపాలెం మలుపు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు పెళ్లయిన రెండు నెలలకే ఈ విషాదం చోటుచేసుకోవడంతో మృతుడి కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం దాచారం గ్రామానికి చెందిన బూరి రాజలింగం కుమారుడు బూరి లోకేష్ (23) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు అతను తన ద్విచక్ర వాహనంపై మాడ్గులపల్లి నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో వేములపల్లి మండలం శెట్టిపాలెం మలుపు వద్దకు రాగానే పాములపాడు గ్రామానికి చెందిన సబ్బు మహేందర్ రెడ్డి (45) తన ట్రాక్టర్‌ను (టీఎస్05 ఈడీ 1980) ఎటువంటి సంకేతాలు ఇవ్వకుండా, అజాగ్రత్తగా ఒక్కసారిగా పాములపాడు వైపు మలుపు తిప్పాడుదీంతో అక్కడ నిచ్చి వస్తున్న లోకేష్ ద్విచక్ర వాహనం ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది ఈ ప్రమాదంలో లోకేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్‌ను పోలీసు స్టేషన్కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

మృతుడు లోకేష్‌కు గత రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. అప్పుడే నూరేళ్లు నిండాయా అంటూ భార్య, తల్లిదండ్రులు, ఒక చెల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అందివచ్చిన కొడుకు, పెళ్లయిన రెండు నెలలకే విగతజీవిగా మారడంతో దాచారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



అత్యవసర అంబులెన్స్ సేవలు ప్రారంభం

సూర్యాపేట (జనంసాక్షి):

అక్షర ఫౌండేషన్ సూర్యాపేట ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గండూరి ప్రవలిక ప్రకాష్ సౌజన్యంతో సూర్యాపేట జిల్లా ప్రజల సౌకర్యార్థం 30 లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వద్ద డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీవుల్లా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర వైద్య పరిస్థితుల్లో రోగులను సకాలంలో మెరుగైన వైద్యం అందించే ఆసుపత్రులకు తరలించేందుకు ఈ అంబులెన్స్ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అక్షర ఫౌండేషన్ చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అభినందించారు.ఈ అంబులెన్స్ ద్వారా సూర్యాపేట నుండి వివిధ ప్రాంతాల్లోని పెద్ద హాస్పిటల్ కు పేషెంట్లను చేర్చబడునని పేర్కొన్నారు.ఈ అంబులెన్స్ సేవలను వినియోగించుకునే వారు కేవలం అంబులెన్స్‌కు అవసరమైన డీజిల్ ఖర్చు మాత్రమే భరించాల్సి ఉంటుందని తెలిపారు.సూర్యాపేట జిల్లా ప్రజలందరూ ఈ ఉచిత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంబులెన్స్ కావలసినవారు సెల్ నెంబర్ 7036259911లో సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ కుమార్, అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, కౌన్సిలర్ గండూరి రమేష్, ఇంచార్జ్ డాక్టర్ ఉపేందర్, ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, ఎలగందుల సుభాష్ చంద్రబోస్, కాసర్ల సైదులు, బత్తుల ఉపేందర్, ఎలగందుల రామకృష్ణ, దేవరకొండ సాయికుమార్, జటంగి ముత్తయ్య, హాస్పటల్ డాక్టర్లు, హాస్పటల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

చిల్లేపల్లి పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చైర్మన్‌గా కట్టా రామారావు బాధ్యతల స్వీకరణ



నేరేడుచర్ల నవంబర్ 12 (జనంసాక్షి):
మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గం గురువారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది. సంఘం చైర్మన్‌గా కట్టా రామారావుతో పాటు 12 మంది పాలకవర్గ సభ్యులు కేతిరెడ్డి నర్సిరెడ్డి,వనం రామకోటయ్య, అనంతుల రేణుక,గజగంటి ప్రవీణ్, కారింగుల సుజాత,దోరేపల్లి లింగమ్మ, ఘంటా రాఘవరెడ్డి, దిండిగాల కిరణ్, మాలోతు సైదా,నన్నేపంగు ఏడుకొండలు, బండ్ల నాగేశ్వరరావు,పల్లె లింగయ్య ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం చైర్మన్ కట్టా రామారావు మాట్లాడుతూ.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని అన్నారు.రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తూ,సహకార సంఘం ద్వారా రైతులకు అవసరమైన సేవలు,సదుపాయాలను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు పాలకవర్గ సభ్యులందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. సంఘం అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ అందరి సహకారంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. తన ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకట్ రెడ్డి,వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి,పీఏసీఎస్ సీఈఓ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన పాల కవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

ఏపిఎం మై సేశ్వరరావు



కనగల్లు, నవంబర్ 12 (జనం సాక్షి)
ఐకెపి కేంద్రాల లోని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఏపిఎం డి మై సే శ్వర రావు నిర్వాహకులకు సూచించారు. గురువారం మండలంలోని బచ్చన్న గూడెం, కనగల్లు గ్రామాలలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించి, సంబంధిత ఏ ఈ ఓ ధ్రువీకరణ చేసిన 17% లోపు ఉన్న ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా తూకం వేసి ఎగుమతి చేయాలని తెలిపారు. కేంద్రాలలో ధాన్యం పోసిన రైతుల పాసుబుక్కు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ పత్రాలను సేకరించి అవి సక్రమంగా ఉన్నాయా లేవా చూసిన తర్వాతనే రైతు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలియజేశారు. ఐకెపి నిర్వాహకులు పారదర్శకత పాటించి రైతు లకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లునర్సింగ్ మురళీధర్ గౌడ్, ఎడ్ల లిఖత గణేష్ యాదవ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు రాయల రాజేశ్వరి, సి ఆర్ పి జానకి ఉప సర్పంచులు మండల చంద్రయ్య, గుండెబోయిన రాజు, బీరెల్లి నాగరాజు, ఏ ఈ ఓ మురళీధర్, సీసీ సిహెచ్ ప్రభాకర్, వివో ఏలు జానకి, పిట్టల అరుణ, బీరెల్లి లావణ్య వార్డు సభ్యులు పందుల రాజుఐకెపి నిర్వాహకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ ధర్నా



భూదాన్ పోచంపల్లి, నవంబర్ 12 (జనంసాక్షి): భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించే వరకు నిరసన విరమించేది లేదని నాయకులు పట్టుబట్టడంతో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఒకటి, రెండు రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నాయకులు నిరసన విరమించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, సర్పంచ్ ?సామ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, ఫకీరు సుధాకర్ రెడ్డి, కర్నాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

తదితర మౌలిక వసతుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి పరిష్కరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ టి.విజయేందర్ రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఎంపిడిఓ సి.హెచ్.స్వర్ణలత, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎంపీఓ సుధీర్ కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూరులో క్షుద్ర పూజల కలకలం



రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వీటిని ఉంచి ఉంటారని భావిస్తున్నారు.
మూఢనమ్మకాలను నమ్మవద్దు :మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ గుర్రాల నాగరాజు
ఈ ఘటనపై మూఢనమ్మకాల నిర్మూలన సంఘం తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘం యూత్ కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుర్రాల నాగరాజు ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. నేటి సాంకేతిక యుగంలో అసాంఘిక శక్తులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భయపెట్టాలని చూస్తున్నాయని మండి పడ్డారు. ఘటన స్థలంలో లభించిన పసుపు బొమ్మ కేవలం రసాయనాలు, పిండి పదార్థా లతో చేసిన నిర్జీవ వస్తువు మాత్రమేనని, దానికి ఎలాంటి క్షుద్ర శక్తులు ఉండవని స్పష్టం చేశారు. చేతబడులు, క్షుద్ర పూజలు అన్నీ కేవలం భ్రమలేనని, ప్రజలు వాటిని నమ్మి భయపడవద్దని కోరారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచు కోవాలని పిలుపునిచ్చారు. ప్రశాంతమైన గ్రామంలో ఇలాంటి భయాందోళనలు సృష్టించే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానితుల సమాచారం పోలీసులకు అందించాలని సూచించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ (జనంసాక్షి):
అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత కు తగిన ప్రాధాన్యత ను ఇస్తూ,గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. గురువారం నాడు వేములపల్లి మండల పరిషత్ కార్యాలయం లో మండల స్థాయిలో సమీక్ష సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన అభివృద్ధి కార్యక్రమాలు, సామర్థ్యవృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలు, గ్రామాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యాన్ని పెంచుకుంటూ సమష్టి కృషితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మండల అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం మైనారిటీ గురుకుల గర్ల్స్-2 ప్రిన్సిపాల్‌కు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న సీతా మహాలక్ష్మి

ఖమ్మం, (జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల విభాగంలో రాష్ట్రస్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఖమ్మం మైనారిటీ గర్ల్స్?2 ప్రిన్సిపాల్ పొలిమెట్ల సీతా మహాలక్ష్మి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా 2026 నవంబర్ 11 న హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ బంజారా భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ, విద్యార్థినుల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధికి ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారంతో ఖమ్మం జిల్లా మైనారిటీ గురుకుల విద్యాసంస్థకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు దక్కింది. ఈ



సందర్భంగా ప్రిన్సిపాల్ సీతా మహాలక్ష్మిని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, రీజినల్ లెవల్ కో–ఆర్డినేటర్ కె. వెంకటరామయ్య, విజిలెన్స్ అధికారులు సీతారాములు, రవూఫ్‌తో పాటు ఇతర గురుకులాల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు మరియు పలువురు విద్యావేత్తలు అభినందించారు. విద్యారంగంలో ఆమె అందిస్తున్న సేవలు మరింత మందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని వారు ఆకాంక్షించారు



విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, నవంబర్ 12 (జనంసాక్షి):

విద్యార్థుల జీవితాల్లో విద్యతో పాటు విజ్ఞానం, క్రమశిక్షణ, సేవాభావం ఎంతో ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మణుగూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ గ్రంథాలయం, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మాధ్యమాలకు అలవాటు పడి జ్ఞాపకశక్తి పూర్తిగా తగ్గిపోయింది ప్రతిరోజు చదవటం రాయటం వలన చదువుపై ఆసక్తి పెరుగుతుంది. గ్రంథాలయాలు విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు వివిధ రంగాలపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించే ఇతర పుస్తకాలను కూడా చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సమాజం పట్ల బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. దేశభక్తి, ఐకమత్యం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు తమ జ్ఞానాన్ని విస్తృతం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు.అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పాలాభిషేకం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి స్వర్ణ జ్యోతి, గ్రంథాలయ శాఖ రుక్మిణి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ శ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, జిల్లా జనరల్ సెక్రటరీ పోలమూరి రాజు, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

కల్లూరు నవంబర్ 12(జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభి వృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. గురువారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఏఎంసీ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యఅతిథిగా హాజరై మండలంలో 69 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ:69,08,004 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతులకు గిట్టుబాటు ధర, సన్నబియ్యం పంపిణీ వంటి పలు సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలను వివరించారు.ప్రజల సంక్షేమం, పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు,



మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణారెడ్డి, సంతాన వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, ఏఎంసీ మాజీ చైర్మన్ భాగం నీరజాదేవి,, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు, తోటకూర శేషగిరిరావు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కేసర మోహన్ రెడ్డి, కళ్యాణపు వెంకటేశ్వరరావు, యర్కా రెడ్డి వెంకట్ రెడ్డి, ఆలకుంట నరసింహారావు, బొల్లం శంకర్ గౌడ్, మట్టా రామకృష్ణ, పాప బత్తిని నగేష్, పరిమి భరత్, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ బాజీ భాయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, పలు పంచాయతీల సర్పంచులు బూదాటి గీతారెడ్డి, కిసర నిర్మల మోహన్ రెడ్డి, దేవరపు నాగమణి, భూక్య రవీంద్రబాబు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన సంక్షేమ పథకాల లబ్ధిదారు లు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో కొదుమూరికి అవకాశం కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫజల్ బక్ష్

చంద్రుగొండ, నవంబర్ 13 (జనం సాక్షి):



త్వరలో ప్రకటించనున్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావుకు అవకాశం కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఫజల్ బక్షి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సేవాదళ్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కొదుమూరి దయాకర్ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు.గ్రామస్థాయిలో తమలాంటి ఎంతోమంది కాంగ్రెస్ కార్యకర్తలకు సేవాదళ్‌లో సముచిత స్థానం కల్పించి, రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్‌తో కలిసి పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపును బాధ్యతగా స్వీకరించి పనిచేసే నాయకుడని కొనియాడారు.పార్టీకి మూడు దశాబ్దాలుగా సేవలందిస్తున్న కొదుమూరి దయాకర్ రావుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తారని ఫజల్ బక్షి ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి రాజిని వెంకటేశ్వర్లు, చంద్రుగొండ మండల అధ్యక్షుడు బుంగ శ్రీనివాస్, సీతాయిగూడెం గ్రామశాఖ అధ్యక్షుడు కీసరి వెంకటేశ్వర్లు, రేపల్లెవాడ గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుముల శ్రీరామ్, గానుగపాడు గ్రామశాఖ అధ్యక్షుడు ఎండపల్లి నవీన్ కుమార్, మంగయ్య బంజర గ్రామశాఖ అధ్యక్షుడు బానోతు బాలు, బెండలపాడు గ్రామశాఖ అధ్యక్షుడు ఆంగోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు చాపలమడుగు మనోహర్, రామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తొలితరం ఎమ్మార్పీఎస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఖమ్మం నవంబర్ 12 (జనంసాక్షి)

తొలి తరం ఎమ్మార్పీఎస్ రెండు జిల్లాల కమిటీల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మంలో గురువారం తొలి తరం ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత 30 సంవత్సరాలు పైగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొని , అనేక త్యాగాలు చేసిన నాయకులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. అనంతరం ఖమ్మం, భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం లో తొలి తరం ఎమ్మార్పీఎస్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లారు రత్నం హాజరై ప్రసంగించారు. తొలి తరం నాయకుల కమిటీ ఆవశ్యకతను వివరించారు. ఖమ్మం జిల్లా కన్వీనర్ గా కొరకొప్పుల రామారావు కోకన్వీనర్ గా దగ్గుపాటి రమాదేవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భద్రాద్రి – కొత్తగూడెం జిల్లాకు సంబంధించి జిల్లా కన్వీనర్ గా గొడ్ల మోహన్రావు, కో కన్వీనర్ గా కనుకుంట్ల నిర్మల లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జిగా మట్టే గురుమూర్తిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తొలితరం ఎమ్మార్పీఎస్ సంఘం ఉపాధ్యక్షులు నకరికంటి సంజీవరావు, రాష్ట్ర కార్యదర్శి చిట్యాల సాయన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.